రెండు ప్రధాన మార్పులతో..

భవితకు రెండింతల భరోసా

ఎప్‌సెట్ ఫలితాలు వెల్లడించిన తర్వాత ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపునకు షెడ్యూల్ కూడా విడుదల చేసింది రాష్ట్ర ఉన్నత విద్యామండలి. స్లాట్ బుకింగ్, వెబ్ ఆప్షన్స్ వంటి తదితర ప్రక్రియలకు సంబంధించి, విద్యార్థులకు సీట్ల కేటాయింపు, కౌన్సెలింగ్ విధానంపై తల్లిదండ్రులకు ఎన్నో సందేహాలున్నాయి. అడ్మిషన్ ప్రక్రియకు, విద్యార్థుల సందేహాలకు పరిష్కారం, సలహాలు, సూచనలను అందించేందుకు టీఎస్ ఎప్‌సెట్ క్యాంప్ ఆఫీసర్ బోడకుంట శ్రీనివాస్ 'నిపుణ' ప్రతినిధికి అందించిన వివరాలు ఆయన మాటల్లో..

టీఎస్ ఎప్‌సెట్ -2024 ప్రత్యేకం

బోడకుంట శ్రీనివాస్

ఇందుకే మొదటి విడతలో సీట్ రావట్లేదు..

చాలా మంది విద్యార్థులు ఎక్కువ ఆప్షన్లు పెట్టుకోవట్లేదు. వారికి నచ్చిన, కావాల్సిన కాలేజీలను మాత్రమే ఆప్షన్లలో ఎంచుకొని ఒక ఫేజ్‌లో సీటు వస్తుందిలే అనే ధీమాతో ఉంటున్నారు. ఇది చాలా తప్పు. ఎందుకంటే సీట్ల అలాట్‌మెంట్ అనేది ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా కేటాయిస్తారు. ఎక్కువ ఆప్షన్లు పెట్టుకుంటే కోరుకున్న కళాశాలలో సీట్ రాదేమో, కోరుకున్న కోర్సు రాదేమో అనే భ్రమలో ఎక్కువ మంది చేసే పొరపాటు లిమిటెడ్ కాలేజీలను ఎంచుకోవడం. తర్వాత ఆ సీట్లు రాలేదని అపోహ, బాధ పడటం. కాబట్టి వీలైనన్ని ఎక్కువ కాలేజీలను ఎంపిక చేసుకోవాలి. ఎక్కువ ఆప్షన్స్ పెట్టుకుంటే సీట్ల కేటాయింపులో బాగా మార్కులు వచ్చిన, మంచి ర్యాంకు వచ్చిన విద్యార్థులకు టాప్ కాలేజీలు తప్పక వస్తాయి. ఎందుకంటే ర్యాంకును అనుసరించే సీట్లు కేటాయిస్తారు. విద్యార్థులు ఈ విధంగా చేయకపోవడం వల్లనే మొదటి ఫేజ్‌లో సీటు రావట్లేదు.

ఎన్ని ఫేజ్‌లలో జరుగుతుందంటే..

▸▸ ఇప్పటి వరకు 3 ఫేజ్‌లలో జరిగేది. ఈ సంవత్సరం నుంచి 3 ఫేజ్‌లతో పాటు ఇంటర్నల్ స్లైడింగ్ కూడా జతచేశారు. దీంతో మొత్తం 4 ఫేజ్‌లలో (ఫస్ట్, సెకండ్, ఫైనల్, ఇంటర్నల్ స్లైడింగ్) జరుగనుంది. ఈ సంవత్సరానికి సంబంధించి యూనివర్సిటీ నుంచి, ఏఐసీటీఈ నుంచి ఇంకా సమాచారం వెలువడలేదు. క్రితం సంవత్సరం ఉన్న విధంగానే కన్వీనర్ (80,000), మేనేజ్‌మెంట్(40,000) సీట్లు కలుపుకొని 1,20,000 సీట్లు ఉన్నాయి.

టీఎస్, ఏపీ సీట్ల కేటాయింపులో మార్పు..

▸▸ ఇంత వరకు 15 శాతం రిజర్వేషన్‌తో ఆంధ్ర విద్యార్థులకు సీట్లు కేటాయించారు. ఈ సంవత్సరంతో ఉమ్మడి ఒప్పందం ముగిసినా.. ప్రస్తుతానికి మాకున్న సమాచారం ప్రకారం ఈ సంవత్సరం కూడా కిందటి సంవత్సరం వలెనే కొనసాగుతుంది. ఇందులో ఎటువంటి మార్పు లేదు.

ఈ ఏడాది కొత్త కోర్సులు...

▸▸ మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా విద్యార్థులు ఐటీ, కంప్యూటర్ సంబంధిత కోర్సులపైన ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. గత మూడేళ్ల నుంచి కొత్త కోర్సులు వచ్చాయి. ఈ సంవత్సరానికి నూతనంగా చేర్చే కోర్సులేమీ లేవు.

ఎన్ఐటీ, ఐఐటీ విద్యార్థులకు ఇక ఇబ్బంది ఉండదు..

▸▸ ఇంత వరకు ఎన్ఐటీ, ఐఐటీ విద్యార్థులు ఇంజినీరింగ్ కళాశాలలో చేరి, వచ్చాక ఇందులో అడ్మిషన్ రద్దు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఈ సంవత్సరం ఇప్పటికే వారికి రిజిస్ట్రేషన్, ఆప్షన్ ఎంట్రీ మొదలైంది. ఇంజినీరింగ్ అడ్మిషన్ ప్రక్రియ మొదలయ్యే సమయానికి ఎన్ఐటీ, ఐఐటీ వారికి ఐదు రౌండ్లు పూర్తవుతాయి. కాబట్టి అప్పటికే అందులో చేరే విద్యార్థులు చాలా వరకు ఫిల్టర్ అవుతారు. ఇంజినీరింగ్ ఫైనల్ ఫేజ్ మొదలయ్యే సమయానికి విద్యార్థులు ఒక అవగాహనకు వస్తారు. ఎందుకంటే ఈ సంవత్సరం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఎన్ఐటీ, ఐఐటీ విద్యార్థులకు చివరి (సిక్స్టమ్స్) రౌండ్ ముగిసే సరికి చేరాల్సిన విద్యార్థులు, సీట్ల కేటాయింపు జరుగుతుంది. ఇక తక్కిన విద్యార్థులే ఇంజినీరింగ్ ఫైనల్ ఫేజ్ సమయానికి మిగులుతారు. కాబట్టి ఇప్పటివరకు జరిగిన ఇబ్బందులు ఈసారి ఎదురుకావు.

ఏ ర్యాంక్ వారైనా హాజరుకావచ్చు..

▸▸ గతంలో మాదిరిగానే స్లాట్ బుకింగ్ సిస్టం ప్రకారమే ఈ సంవత్సరం కూడా కొనసాగుతుంది. ఈ ర్యాంక్ వరకు అని పరిధులు లేవు. అర్హులైన ప్రతి విద్యార్థి కౌన్సెలింగ్‌కు హాజరుకావచ్చు. క్యాండిడేట్ అభ్యర్థన ప్రకారంగా నచ్చిన హెల్ప్‌లైన్ సెంటర్, తేదీ, సమయాన్ని వారికి ఇంటికి, వారుండే ప్రదేశాన్ని అనుసరించి ఎంచుకొని సంబంధిత పత్రాలతో కౌన్సెలింగ్ సెంటర్‌కు హాజరుకావచ్చు.

స్లాట్ బుకింగ్‌కు ఎంత చెల్లించాలంటే..

▸▸ కిందటి సంవత్సరం వలెనే నామమాత్రపు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రూ.600 ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు, రూ.1200 ఇతర కేటగిరీ విద్యార్థులకు.

ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన సెంటర్లు..

▸▸ కిందటి సంవత్సరం వలెనే 36 హెల్ప్‌లైన్ సెంటర్లను ఏర్పాటు చేశాం. సంబంధిత నిర్వాహకులకు తగిన సమాచారం అందించాం. ఆయా జిల్లా కేంద్రాల్లో ఈ హెల్ప్‌లైన్ కేంద్రాలు ఉంటాయి. కాబట్టి సంబంధిత జిల్లాలకు చెందిన విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని, సెంటర్లు లేని విద్యార్థులు అందుబాటులో, సమీపంలో ఉన్న కేంద్రాలను ఎంచుకోవాలి. ఏ విద్యార్థికి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశాం.

కన్వీనర్ సీట్లలో అవకతవకలుండవు..

▸▸ నిబంధనలను అనుసరించే సీట్లను కేటాయిస్తాం, ఇందులో తప్పులు, అవకతవకలు జరిగేందుకు అవకాశం లేదు. అలాట్‌మెంట్ ఆర్డర్‌తో వచ్చిన విద్యార్థులు చేరి, ఫీజును కూడా కన్వీనర్‌కు ఆన్‌లైన్‌లోనే చెల్లిస్తారు. ప్రతి సమాచారం ఆన్‌లైన్‌లో పొందుపరుస్తాం. ఫీజులు కూడా ప్రభుత్వం నిర్ణయించిన విధంగానే వసూలు చేయాలి. నిబంధనలను అతిక్రమించే అవకాశం ఉండదు.

స్లాట్ బుకింగ్, కౌన్సెలింగ్‌లో సమస్యలుంటే..

▸▸ కౌన్సెలింగ్‌లో ఎటువంటి సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు, ఏర్పాట్లు చేశాం. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నిరంతర విద్యుత్ సౌకర్యంతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం. వీటిని దాటుకొని ఏమైనా సమస్యలు ఉంటే వెబ్‌సైట్ http://tgeapcet.nic.inను సంప్రదించాలి. అదే విధంగా ఇదే వెబ్‌సైట్‌లో హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులో ఉంచుతున్నాం. వాటికి ఫోన్ చేస్తే సలహాలను, సూచనలను అందజేస్తారు. వీటితో పాటు మెయిల్ అడ్రస్‌ను కూడా జతచేశాం.

స్పెషల్ కేటగిరీ వారికి కౌన్సెలింగ్ ఇక్కడే

▸▸ స్పెషల్ కేటగిరీలోకి దివ్యాంగులు, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, CAP వంటివి వస్తాయి. వీరందరికీ మాసబ్‌ట్యాంక్ పాలిటెక్నిక్ కాలేజీలో నిర్వహిస్తారు. సంబంధిత విభాగాలవారు, డాక్టర్లు వచ్చి తగిన పరీక్షలు నిర్వహిస్తారు. దానికి సంబంధించి సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగింది.

ఇంటర్నల్ స్లైడింగ్ అంటే..

▸▸ చివరి ఫేజ్ నిర్వహించగా మిగిలిన సీట్లను అదే కాలేజీలో ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థులకు కేటాయించి, మెరుగైన విద్యను అందించడం జరుగుతుంది.

▸▸ ఉదాహరణకు మెకానికల్‌లో చేరాలనుకున్న విద్యార్థికి వేరే కారణాల దృష్ట్యా ఈఈఈ బ్రాంచ్‌లో సీటు వచ్చిన విద్యార్థికి ఇంటర్నల్ స్లైడింగ్‌తో మెకానికల్‌లో మిగిలిన సీట్‌ను కేటాయిస్తారు. దీని వల్ల విద్యార్థి కోరుకున్న, ఆసక్తి ఉన్న బ్రాంచ్‌లో చేర్చడం వల్ల మెరిట్, విద్య మెరుగుపడుతుంది.

▸▸ ఈ మొత్తం ప్రక్రియ కన్వీనర్ ద్వారానే జరుగుతుంది కాబట్టి ఇందులో అవకతవకలకు తావ ఉండదు. దీంతో పాటు ఇలా చేరిన విద్యార్థికి ఫీజు రియంబర్స్‌మెంట్‌కు అర్హులవుతారు. దీనివల్ల సుమారు 2 నుంచి 3 వేల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరే అవకాశం ఈ సంవత్సరం నుంచే మొదలయ్యింది.

సదరం సర్టిఫికెట్స్‌తో వస్తున్నారా?

▸▸ సదరం సర్టిఫికెట్స్ సరిపోతాయి. దివ్యాంగులకు సంబంధిత వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారు. ఎన్‌సీసీ, CAP వారికి ఆయా కేటగిరీ సంబంధిత వైద్యులు పరీక్షలు నిర్వహించి, సర్టిఫికెట్స్‌ను పరిశీలించి నిర్ధారిస్తారు. ఇలా తత్సంబంధిత పరీక్షలు నిర్వహించి నిర్ధారించి, ధ్రువీకరించిన వారికి మాత్రమే రిజర్వేషన్ కల్పిస్తారు.

ఫార్మసీ కౌన్సెలింగ్ ఇలా..

▸▸ ఫార్మసీలో అందుబాటులో ఉన్న సీట్లు 50 శాతం ఇంజినీరింగ్‌కు, మిగిలినవి 50 శాతం బైపీసీ విద్యార్థులకు కేటాయిస్తారు. ప్రస్తుతానికి సీట్ల కేటాయింపు విషయంలో ఫార్మసీ కళాశాలల నుంచి ఇంకా అప్రూవల్ రాలేదు, పూర్తి సమాచారాన్ని వెబ్‌సైట్‌లో పొందుపరుస్తాం. నీట్ అడ్మిషన్స్, బీడీఎస్ అడ్మిషన్స్, ఎంబీబీఎస్ అడ్మిషన్స్ షెడ్యూల్స్ అనుసరించి ఫార్మసీ కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.

కౌన్సెలింగ్‌కు ఈ సర్టిఫికెట్స్ తప్పనిసరి

▸▸ కౌన్సెలింగ్‌కు వచ్చే విద్యార్థులు తప్పక బోనఫైడ్ సర్టిఫికెట్లు తీసుకురావాలి. ఇంటర్, 10, 9వ తరగతులు ఎక్కడెక్కడ (తెలంగాణ/ఆంధ్ర) చదివారో ఆయా సర్టిఫికెట్లను చూపించాలి. ఒక వేళ ఈ సర్టిఫికెట్లలో కొన్ని ఆంధ్రలో, కొన్ని తెలంగాణ అయితే అప్పుడు 8, 7, 6వ తరగతులకు సంబంధించిన బోనఫైడ్ సర్టిఫికెట్లను పరిశీలనలోకి తీసుకుంటారు. అదేవిధంగా కులానికి, ఆదాయానికి సంబంధించి ఏమైనా క్లెమ్ చేస్తుంటే సంబంధిత కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను కూడా తీసుకురావాలి. ఈ పత్రాలు ఆన్‌లైన్‌లోనే వెరిఫై చేస్తారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే టీసీని వెరిఫికేషన్‌కు తీసుకురావాల్సిన అవసరం లేదు. కాలేజీలో చేరే సమయంలో తీసుకువస్తే సరిపోతుంది.

అవసరాల వెంకట సాయి ఈశ్వర్

ప్రధాన మార్పులివే..

▸▸ విద్యార్థుల సౌలభ్యం మేరకు, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్త మార్పులను అవలంబిస్తుంది. గతేడాది వరకు మొదటి ఫేజ్ నుంచి ఫైనల్ ఫేజ్ వరకు సీట్ల కేటాయింపు జరిగిన తర్వాత కూడా మిగిలిన సీట్లను ఆయా కాలేజీ వారు కేటాయించుకోడానికి అవకాశం ఉంది. ఇప్పటి నుంచి ప్రభుత్వం మెరిట్ కలిగిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలని, సీట్ల కేటాయింపు పట్ల బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో నూతన పద్ధతిని తీసుకొచ్చింది.

▸▸ ఇప్పటి వరకు మొదటి ఫేజ్‌లో సీటు పొందిన వారు సంబంధిత కాలేజీలో రిపోర్ట్ చేయాలి, ఆ సీట్ అలాట్‌మెంట్ నచ్చని వారు సెకండ్ ఫేజ్‌లో మళ్లీ సీట్లను ఎంచుకునే వారు. అప్పటికీ సంతృప్తి చెందని విద్యార్థులకోసం చివరి అవకాశంగా ఫైనల్ ఫేజ్ నిర్వహించేవారు.

▸▸ ఈ సౌలభ్యాన్ని కొంతమంది విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే.. మరికొంతమంది నిర్లక్ష్యంగా ఫేజ్ ముగిసిన తర్వాత రిపోర్ట్ చేసి సీట్ రిజర్వ్ చేసుకోకుండా, చివరి ఫేజ్‌కు హాజరయ్యేవారు. ఇప్పటివరకు ఇలాంటి విద్యార్థులకు ఈ అవకాశాలు కల్పించడం వల్ల సీట్ల కేటాయింపులో ఇబ్బందులు తలెత్తి, ఎన్నో సీట్లు కేటాయించకుండా వేకెంట్‌గా మిగిలిపోయేవి. దీని వల్ల అర్హులైన విద్యార్థులకు తగిన కాలేజీలో సీటు రాక, ఫీజు రియంబర్స్‌మెంట్ రాక ఇబ్బంది పడేవారు.

▸▸ ప్రభుత్వం ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు సీట్ల కేటాయింపు పట్ల బాధ్యతను తెలియజేయడానికి, అర్హులైన ప్రతి విద్యార్థికి సరైన సీటు అందించాలనే ఉద్దేశంతో ఫేజ్ ముగిసిన తర్వాత సీటు కేటాయింపులో వచ్చిన కాలేజీలో రిపోర్టు చేయనివారికి తర్వాతి ఫేజ్‌కు అవకాశం కల్పించడం నిలిపివేస్తుంది.

▸▸ ఉదాహరణకు మొదటి ఫేజ్‌లో వచ్చిన సీటు నచ్చలేదు, సెకండ్ ఫేజ్‌లో సీట్ కోసం ఆప్షన్స్ పెట్టుకున్నారు అప్పటికి వచ్చిన సీటుతో సంతృప్తి చెందకున్నా.. సీటు కేటాయించిన కాలేజీలో రిపోర్ట్ చేసిన పిమ్మటే చివరి ఫేజ్‌లో ఆప్షన్స్‌ను ఎన్నుకునే అవకాశాన్ని ఇస్తుంది. అలా చేయని వారికి చివరి ఫేజ్‌లో ఆప్షన్స్ ఎంచుకునే అవకాశాన్నే కాకుండా వారిని సీటుకు అనర్హులుగా ప్రకటిస్తుంది. ఇది ప్రధానమైన మొదటి మార్పు.

▸▸ రెండో మార్పు విషయానికి వస్తే పైన చెప్పిన విధంగా ప్రక్రియ జరిగిన తర్వాత చివరి ఫేజ్ అనంతరం సీట్లు మిగిలితే వాటి కోసం 'ఇంటర్నల్ స్లైడింగ్'ను కన్వీనర్ నిర్వహించడం అనే నూతన ప్రక్రియను ప్రవేశపెట్టింది.

విద్య, ఉద్యోగ సమాచారం

కోస్ట్‌గార్డ్‌లో....

ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో నావిక్, యాంత్రిక్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** నావిక్ (జీడీ), యాంత్రిక్ - 010/2025 బ్యాచ్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 3
- **వెబ్‌సైట్:** https://joinindiancoastguard. cdac.in

ఎగ్జిక్యూటివ్ ట్రెయినీలు...

నార్త్ ఈస్టర్న్ ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 28
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, మెకానికల్, ఫైనాన్స్, హెచ్‌ఆర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** www.neepco.co.in

బెల్‌లో...

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్, ఫీల్డ్ ఆపరేషన్ ఇంజినీర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 27
- **వెబ్‌సైట్:** www.bel-india.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- **గ్రూప్స్: పాలిటీ, తెలంగాణ చరిత్ర సంస్కృతి కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.**

నమస్తే తెలంగాణ అనుబంధం నిపుణ జూన్ 12వ తేదీ 5వ పేజీ తరువాయి..

యూరోపా అనేది ఏ గ్రహానికి చెందిన ఉపగ్రహం?

గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

23. విద్యాసంస్థలు, విద్యావేత్తలు తమ పరిశోధనా ప్రతిపాదనలను ఆన్‌లైన్ ద్వారా పంపడానికి 'I-GRASP(ISRO GRant in Aid Space Research Programme)' అనే పోర్టల్‌ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2020 2) 2021
3) 2023 4) 2022

24. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారులు ఆపద సమయంలో సమాచారాన్ని అందించడానికి డిస్ట్రెస్ అలర్ట్ ట్రాన్స్‌మీటర్ (డీఏటీ) పేరుతో ఇస్రో ఒక సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఇది సమాచార ఉపగ్రహాల సహాయంతో ఇండియన్ మిషన్ కంట్రోల్ సెంటర్ (INMCC)కు అందుతుంది. అయితే ఐఎన్‌ఎంసీసీ ఈ సమాచారాన్ని ఏ వెబ్ ఆధారిత మేనేజ్‌మెంట్ వ్యవస్థ ద్వారా నిర్వహిస్తుంది?
1) సముద్రమిత్ర 2) సాగరమిత్ర
3) సముద్ర సేతు 4) సాగర సేతు

25. కింది వాక్యాల్లో సరైనవి.
ఎ. 2024, ఫిబ్రవరి 28న ప్రధాని మోదీ తమిళనాడు, తూత్తుకుడి జిల్లాలోని కులశేఖర పట్నంలో భారతదేశ రెండో అంతరిక్ష ప్రయోగ కేంద్రాన్ని రిమోట్‌గా శంకుస్థాపన చేశారు
బి. కులశేఖర పట్నం అన్ని ప్రయోగ వాహనాలకు అనుకూలమైన కేంద్రం
సి. కులశేఖర పట్నంలో RH200 రోహిణి సౌండింగ్ రాకెట్‌ను తొలిసారి విజయవంతంగా ప్రయోగించారు
డి. RH200 రోహిణికి ఇది 1928వ విజయవంతమైన మిషన్
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

26. స్వదేశంగా అభివృద్ధి చేసిన సాధారణ ప్రయోజన పరిమిత మూలక విశ్లేషక సాఫ్ట్‌వేర్ అయిన 'FEAST...smt' ను తయారు చేసినవారు?
1) విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష కేంద్రం, తిరువనంతపురం
2) యూఆర్ రావు ఉపగ్రహ కేంద్రం, బెంగళూరు
3) ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరేటరీ, అహ్మదాబాద్
4) ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్, మహేంద్రగిరి

27. చంద్రయాన్-3లో కింది ఏ పరికరం చంద్రునిపై గంధకం (సల్ఫర్) ఉన్నట్లు ధ్రువీకరించింది?
1) చంద్రాస్ సర్ఫేస్ థర్మోఫిజికల్ ఎక్స్‌పెరిమెంట్ (ChaSTE)
2) ది లేజర్ ఇండ్యూస్డ్ బ్రేక్‌డౌన్ స్పెక్ట్రోస్కోపీ (LIBS)
3) ఆల్ఫా పార్టికల్ ఎక్స్ రే స్పెక్ట్రోమీటర్ (APXS)
4) లేజర్ రెట్రోరిఫ్లెక్టర్ అర్రే (LRA)

28. ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ గోవాలో జరిగిన 22వ నేషనల్ స్పేస్ సైన్స్ సింపోజియం-2024లో చేసిన ప్రకటన ప్రకారం సరికాని వాక్యం?
ఎ. చంద్రయాన్-3 విజయం తర్వాత చంద్రయాన్-4 కి సిద్ధమవుతున్నాం
బి. చంద్రయాన్-4 లో ఐదు మాడ్యూళ్లు ఉండనున్నాయి
సి. చంద్రయాన్-4 ను రెండు ప్రయోగ వాహక నౌకలు తీసుకెళ్లనున్నాయి
డి. చంద్రయాన్-4 ఉద్దేశం చంద్రునిపై దిగడం, దాని ఉపరితలం నుంచి రాళ్లు, మట్టి (Lunar Regolith)ని భూమికి తీసుకురావడం
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి
3) ఎ, బి 4) ఏదీకాదు

29. కింది వాక్యాల్లో సరైనవి?
ఎ. ఇస్రో 2023లో తొలి సౌండింగ్ రాకెట్‌ను ప్రయోగించి 60 సంవత్సరాలు పూర్తవడంతో వజ్రోత్సవాలు నిర్వహించింది
బి. 1963, నవంబర్ 21న తొలి సౌండింగ్ రాకెట్ 'రోహిణి'ని ప్రయోగించింది
సి. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు
1) ఎ, బి సరైనవి కావు
2) ఎ సరైనది, బి, సి కాదు
3) ఎ సరైనది 4) బి, సి సరైనవి

30. ఇస్రో రోబోటిక్స్ చాలెంజ్ యూఆర్ఎస్ఏ-2024 (IROC-U2024)కు సంబంధించినది/వి?
ఎ. ఇది భవిష్యత్తులో ఇస్రో చేపట్టబోయే మిషన్లకు అంతరిక్ష రోబోల తయారీకి ఉద్దేశించింది
బి. దీని ట్యాగ్‌లైన్ Let's Build a Space Robot
సి. ఇది ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యంతో వీటిని తయారు చేస్తారు
డి. ఈ చాలెంజ్‌లో చక్రాలు లేదా కాళ్లు కలిగిన రోవర్లను తయారు చేయవచ్చు
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి

31. భారతదేశ కంపెనీల ద్వారా పీఎస్ఎల్‌వీ రాకెట్ల తయారీకి ఇస్రో వాణిజ్య సంస్థ న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) ద్వారా ఏయే సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుంది? (ఆ రాకెట్ పేరు పీఎస్ఎల్‌వీ ఎక్స్ఎల్ ఎన్1)
1) ఎల్ అండ్ టీ, హెచ్ఏఎల్
2) ఎల్ అండ్ టీ, టాటా గ్రూప్
3) హెచ్ఏఎల్, టాటా గ్రూప్
4) టాటా గ్రూప్, అదానీ డిఫెన్స్

32. ఇండియన్ రిమోట్ సెన్సింగ్ శాటిలైట్ (IRS-P...6) గురించి సరైనది/వి?
ఎ. దీన్ని రిసోర్స్ శాట్-1 అని పిలుస్తారు
బి. 2003, అక్టోబర్ 17న దీన్ని ప్రయోగించారు
సి. ఇది 2023, అక్టోబర్ 17 నాటికి 20 ఏండ్లు పూర్తి చేసుకుంది
డి. దీన్ని పీఎస్ఎల్‌వీ-సీ6 రాకెట్ ద్వారా
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

33. దేశంలో మొదటి ప్రైవేట్ నిఘా ఉపగ్రహాన్ని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) తయారు చేసి ప్రయోగించింది. ఆ ఉపగ్రహం?
1) టీశాట్-1ఎ 2) టీశాట్-2ఎ
3) టీశాట్-1బి 4) టీ శాట్-2బి

34. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) 2024, అక్టోబర్‌లో ప్రయోగించనున్న యూరోపా క్లిప్పర్ మిషన్ యూరోపా అనే మంచు ఉపగ్రహంపై పరిశోధన చేయనుంది. యూరోపా అనేది ఏ గ్రహానికి చెందిన ఉపగ్రహం?
1) అంగారకుడు 2) శని
3) బృహస్పతి 4) యురేనస్

35. ఇటీవల కనుగొన్న అతిపెద్ద అగ్నిపర్వతం గురించి సరైన వాక్యం?
ఎ. దీన్ని శని గ్రహంపై కనుగొన్నట్లు ప్రకటించారు
బి. ఇది ఎవరెస్ట్ శిఖరం కంటే ఎత్తయినది
సి. ఈ అగ్నిపర్వతం పేరు నాక్టిస్ అగ్నిపర్వతం
డి. దీన్ని 55వ లూనార్ అండ్ ప్లానెటరీ సైన్స్ కాన్ఫరెన్స్‌లో ప్రకటించారు
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, డి 4) ఎ, సి, డి

36. 2024, మార్చి 4న ప్రయోగించిన మీథేన్ శాట్ గురించి సరైనది/వి?
ఎ. దీన్ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ ఏరియన్-6 రాకెట్ ద్వారా ప్రయోగించారు
బి. ప్రపంచ వ్యాప్తంగా మీథేన్ ఉద్గారాలను కొలవడానికి దీన్ని ప్రయోగించారు
సి. దీన్ని అమెరికాకు చెందిన లాభాపేక్ష లేని సంస్థ ఎన్విరాన్‌మెంటల్ డిఫెన్స్ ఫండ్ (ఈడీఎఫ్) ప్రయోగించింది
డి. ఈ ఉపగ్రహాన్ని హార్వర్డ్ యూనివర్సిటీ, న్యూజిలాండ్ స్పేస్ ఏజెన్సీ సంయుక్తంగా తయారు చేస్తాయి
1) బి, సి, డి 2) ఎ, బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి

37. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఎస్‌టీఏఆర్‌టీ (స్టార్ట్) గురించి సరికాని వాక్యం?
ఎ. ఇది ఒక ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమం
బి. ఈ శిక్షణ కార్యక్రమం ఫైనల్ ఇయర్ చదువుతున్న గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లలో భౌతికశాస్త్రం, సాంకేతికతల్లో చదువుతున్న విద్యార్థులకు ఉద్దేశించింది
సి. 2024 ఇతివృత్తం సౌరవ్యవస్థ అన్వేషణ
డి. 2024 స్టార్ట్ కార్యక్రమ నోడల్ కేంద్రంగా గుజరాత్ కౌన్సిల్ ఆన్ సైన్స్ అండ్ టెక్నాలజీ (GujCOST) ఎంపికయ్యింది
1) ఎ, బి, సి 2) ఎ, బి
3) బి, సి, డి 4) ఏదీకాదు

38. 2024, ఫిబ్రవరి 23న అంతర్జాతీయ ఆస్ట్రోనామికల్ యూనియన్ (ఐఏయూ) మైనర్ ప్లానెట్ సెంటర్ ప్రకటన ప్రకారం ఇప్పటివరకు తెలియని మూడు ఉపగ్రహాలను కనుగొన్నారు. ఇవి కింది ఏ గ్రహాలకు చెందినవి?
1) నెప్ట్యూన్‌కు 2, శనికి 1
2) నెప్ట్యూన్‌కు 1, యురేనస్‌కు 2
3) శనికి 2, నెప్ట్యూన్‌కు 1
4) నెప్ట్యూన్‌కు 2, యురేనస్‌కు 1

39. నిసార్ (ఎన్ఐఎస్ఏఆర్) మిషన్ ఏయే దేశాల ఉమ్మడి ప్రాజెక్ట్?
1) భారతదేశం, రష్యా
2) భారతదేశం, యూకే
3) భారతదేశం, యూఎస్ఏ
4) భారతదేశం, జపాన్

40. పీఎస్ఎల్‌వీ-సీ58 రాకెట్ ప్రయోగం గురించి సరైనది?
ఎ. దీన్ని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రంలోని రెండో ప్రయోగ వేదిక నుంచి ప్రయోగించారు
బి. ఇది ఎక్స్‌పో శాట్ అనే ఉపగ్రహాన్ని తీసుకెళ్లింది
సి. ఇది భారతదేశ తొలి ఎక్స్ రే పొలారిమీటర్ ఉపగ్రహం
డి. ఎక్స్‌పో శాట్ బరువు 469 కిలోలు
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) బి, సి

41. కింది వాటిని పరిశీలించండి.
ఎ. 2023 లీఫ్ ఎరిక్సన్ లూనార్ ప్రైజ్
బి. ఏవియేషన్ వీక్ లారెట్స్ అవార్డు 2024
సి. సీఎన్ఎన్-న్యూస్ 18 ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు-2023
డి. ఎన్‌డీటీవీ సైన్స్ ఐకాన్స్ ఆఫ్ ది ఇయర్ అవార్డు-2023
పై అవార్డుల్లో ఇస్రో పొందిన అవార్డు/లు?
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి
3) బి, సి, డి 4) ఎ, బి, డి

42. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ. 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రం సిద్ధం చేయడం లక్ష్యం
బి. 2040 నాటికి తొలిసారి భారత వ్యోమగామిని చంద్రునిపైకి పంపడం లక్ష్యం
సి. 2028 నాటికి భారత అంతరిక్ష కేంద్ర తొలి మాడ్యూల్‌ను ప్రయోగించడం లక్ష్యం
1) ఎ, బి సరైనవి, సి కాదు
2) ఎ సరైనది, బి, సి కాదు
3) ఎ, బి, సి సరైనవి
4) ఎ, బి, సి సరైనవి కావు

43. 2024, జనవరి 5న కేంద్ర క్యాబినెట్ ఆమో